# అల్లుడు ★

శ్రీ యడవల్లి
జగన్మోహనరావు

వాసుదేవరావుగారు గుంటూరులో ప్లీడరు. బాగా డబ్బు గడించారు, అయితే బహుపీనాసి. ఆయనకు ఒక కూతురు ఇద్దరు కొడుకులు కలరు. కూతురుకు పెండ్లి చేసినాడు. ఇద్దరు మొగపిల్లలు చిన్నవారు. ఈయన కోర్టులో ఎంతబాగా వాదిస్తారో పెళ్లాంతోకూడ అట్లాగే వాదిస్తాడు. ఈయన చాల పిరికివాడు. ఎవరన్నా కాడి పిల్లలు తంతామని గోడలమీదవ్రాస్తే పదిమంది పోలీసులను పిలిపించి ఇంటివద్ద పండుకోపెట్టుకుంటాడు. ఈయన ఇంటివద్దకుపోతె పెద్దపెద్ద సలహాలు ఇస్తాడు కాని కోర్టులోకిపోతె సున్న. ఈయన పగలు ఏమన్నా నిద్రపోతాడుఏమోకాని రాత్రులు నిద్రపోడు. ఈయన రాత్రిపూట చీమ చిటుక్కుమన్న లేస్తాడు కాని పాపము గుండెలేవి! ఎవరన్న దొంగలువచ్చారోమో చూచిరావడానికి. ఈయనగారి అల్లుడు శ్రీనివాసరావు Madras Univercity లో స్కూలుఫైనల్ మూడుసంవత్సరములు తప్పి చిట్టచివరకు Benares Univercity లోకూడ రెండుసంవత్సరములు వెనక్కు తన్నితే Try and try thou shall succed అన్న సామెతను ఆధారము చేసుకొని 6 వ సంవత్సరము ప్యాస్ అయినాడు. ఇక శ్రీనివాసరావు గర్వము చెప్పలేము. వాసుదేవరావుగారి కూతుర్ని ఇతనికి ఇచ్చేవాడుకాడు కాని ఆయమ్మాయి పెద్దమనిషిఅయినందువల్ల ఎవరు చేసుకొనపోతే ఏంచేస్తాడు చెప్పండి! ఈయల్లుడుగారు మాట్లాడితే అలకమంచము నెక్కుతారు. ఇదిచూస్తే మామగారికి వొల్లు మంట. ఇదేమిటిరా ఇంత కూడువేస్తే పడివుండకుండా వీడికింత డాబుసరి అని. మామగారు Pocket money దమ్మిడి ఇచ్చేవాడుకాదు. అందుకని అల్లుడు పెండ్లాముమీద శిలాలెత్తేవాడు. ఇంకో యింకోమామఐతే బుర్ర గొరిగించే వాడేగాని ఈయనమీద ఆ మంత్రం సాగలేదు. ఒకరోజున ప్లీడరుగారి బావమరిది తాసిల్దారుగారు వీరింటికి వచ్చారు. ఆ రోజున అందరు వుషారుగావున్నారు. అల్లుడుగారు డబ్బు యివ్వలేదని మూతిముడుచుకున్నారు. బావమరదులిద్దరు సాయంత్రము షికారు వెళ్లివచ్చి స్నానాలుచేసి భోజనానికి కూర్చున్నారు. అల్లుని పిలిస్తే అలిగి మందాగా వుందన్నాడు. మామ సంతోషించినాడు బియ్యము మిగుల్తవని. సరే అల్లుడుగారుతప్ప అంతా భోజనాలు ముగించినారు. కొంతసేపు మాటలుచెప్పుకొని పండుకున్నారు. రాత్రి—12 గంటలు అయింది, అంతా నిద్రపోతున్నారు. వంటింటిలో చప్పుడుఅవుతున్నది. మామ మేలుకొని జాగ్రత్తగా వింటున్నాడు. మరల చప్పుడు గుసగుసలు వినబడుతున్నాయి. మామగారి గుండె పగిలిపోయింది అందర్ని లేపాడు. కూతురు అల్లుడు మేడమీదనున్నారని వారివద్దకు వెళ్లలేదు. చప్పుడు గుసగుసలు బావ బావమరదులిద్దరు దొంగలని నిశ్చయించుకున్నారు. మాటలుకూడ వినబడుతున్నవి.

"ఉం, తొందరగ కాని"

... ... ... ... ... ... ...

"ఎవరైన చూస్తారేమో"

... ... ... ... ... ... ...

ఇదంతా వినేటప్పటికి మామగారికి ముచ్చెమటలుపోసినవి. ధైర్యంచేసి ఎలాగైతే

నేమి వంటింటికి గొల్లపెట్టాడు. ఇద్దరు బైటకువెళ్లి చుట్టుప్రక్కలనున్నవారిని లేపుకొచ్చారు. అందరు దొంగలు దొంగలు అని కేకలువేసేటప్పటికి అందరు మూగారు. వీళ్ళందరు వచ్చి గొళ్లముతీసేటప్పటికి లోపల కూతురు అల్లుడు తలకాయవంచుకొని వున్నారు. ఎంగిలికంచమొకటున్నది. వచ్చిన వాళ్లంత నవ్వుకుంటూ వెళ్ళారు. అసలు సంగతిఏమిటంటే అల్లుడు అన్నముతిననందువల్ల కడుపులో బాగా మాడింది. ఎవరికి తెలియకుండ పెళ్ళాన్ని లేపి వంటింట్లోకివెళ్ళి అన్నము తింటున్నారు. అందుకని ఇంత గోల అయింది. మరుచటిరోజున ప్రొద్దున్న అల్లుడుగారు కనబడలేదు. మీకెవరికైన కనబడితే సీతరుగారికి తెలియబర్చండి?


## శక్తిమయి

శక్తి,
పటుత్వం,
ఉత్సాహం,
ఇస్తుంది.

అన్ని మందులషాపుల్లో దొరుకుతుంది—

### సూరజ్ ఫార్మసీ,

1/90, తిరువత్తియూరు హైరోడ్డు,
చాకలపేట, మదరాసు.

అద్భుతము! అద్వితీయము!! విఖ్యాతము!!!

## అత్యద్భుత కుష్ఠరోగ నివారిణి

గవర్నమెంటు గ్రూప్ లెప్రసీ ఆఫీసరువల్లను, గవర్నమెంటు డిస్ట్రిక్టు మెడికల్ ఆఫ్సర్ (మేజరు ఐ. ఎం. ఎస్) వల్లను, లెఫ్టినెంటు డా॥ జి. వి. డిండికరు, M. B. B. S. I. A. R. D. వల్లను శాసించబడినది. గవర్నమెంటు డాక్టర్లవల్ల రక్తపరీక్షకు నిరాటంకముగా విలువగలది మాసంస్థ ఒక్కటియే అని ఎరుంగునది.

గుణములేనిదని ఋజువుచేయువారికి బహుమానము రూ. 500.

## రెడ్డి అండు కంపెని (రిజిష్టర్డు)

బంగారు పతకాంకితులు, కుష్ఠరోగ చికిత్సా నిపుణులు.

హెడ్డాఫీసు:
గోపాలపురము,
తూర్పుగోదావరి.

బ్రాంచీలు:
(1) బెజవాడ.
(2) వాల్తేరు.
(3) 233, గోవిందప్పనాయక వీధి,
(ఆర్యభవన్ ఎదుటిమేడ)
మద్రాసు